# తెలంగాణాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థితి 2022-23

**LibTech India**



ఇమెయిల్: libtech.asara@gmail.com | +91 92465 22344

http://libtech.in/ @LibtechIndia @libtechindia

## ఈ నివేదిక గురించి:

తెలంగాణలో ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు ప్రస్తుత సంవత్సరం మరియు గత రెండు ఆర్థిక సంవత్సరాలలో అందుబాటులో ఉన్న డేటాను ఉపయోగించి ఈ నివేదిక తయారు చేయబడింది. నివేదికకు వాడిన సమాచారం https://nrega.nic.in/ నుండి 06-10-2022 తేదీన డౌన్లోడ్ చేయడం జరిగింది. తెలంగాణలో MGNREGA ప్రస్తుత అమలుపై ఈ నివేదిక పౌరులకు మరియు ఇతర వాటాదారులకు అవగాహన కల్పించడానికి ఉపకరిస్తుందని ఆశిస్తున్నాము.

## ముఖ్య గణాంకాలు:

క్రింది పట్టిక 2022-23 ఆర్థిక సంవత్సరానికి దేశంలోని ఇతర ప్రాంతాలతో పోల్చితే తెలంగాణకు సంబంధించిన కొన్ని కీలక గణాంకాలను దిగువ ఇచ్చాము.

పట్టిక *1 -*కీలక *MGNREGA* గణాంకాలు.

| S.No. | మెట్రిక్ | దేశం | తెలంగాణా | తెలంగాణా నిష్పత్తి |
|---|---|---|---|---|
| 1 | జిల్లాల సంఖ్య | 734 | 32 | - |
| 2 | మండలాల సంఖ్య(బ్లాక్‌లు) | 7,155 | 540 | - |
| 3 | పంచాయతీల సంఖ్య | 2,69,802 | 12,771 | - |
| 4 | ఉపాధి హామీలో నమోదు చేసుకున్న కుటుంబాల సంఖ్య(లక్షలలో) | 1,671 | 57.5 | 3.4% |
| 5 | ఉపాధి హామీలో పని చేస్తున్న కుటుంబాల సంఖ్య (లక్షలలో) | 1016 | 37.3 | 3.7% |
| 6 | ఉపాధి హామీలో పని చేస్తున్న కార్మికుల సంఖ్య (లక్షలలో) | 1,549 | 67.3 | 4.3% |
| 7 | 2022-23 లో కల్పించిన ఉపాధి హామీ పని దినాలు(కోట్లలో) | 174.7 | 9.92 | 5.7% |
| 8 | కుటుంబానికి లభించిన సగటు పని దినాలు | 35.2 | 39.8 | - |
| 9 | 100 రోజుల కోటా పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్య(లక్షల్లో) | 5.8 | 0.14 | - |
| 10 | కార్మికులకు లభించిన సగటు వేతనం | 215.6 | 160.1 | - |
| 11 | 19 అక్టోబర్ 2022 నాటికి కార్మికులకు లభించిన వేతనాలు(కోట్ల రూపాయలలో) | 39188 | 1677 | - |

## రాష్ట్ర స్థాయిలో ఉపాధి

***FY 2021-22*****లో అదే కాలంతో పోల్చినప్పుడు *2022-23 FY*లో పని దినాలలో *13.9%* తగ్గుదల.**

MGNREGA లో ఉపాధిని అర్థం చేసుకోవడానికి పని దినాలను, పనిలో పాల్గొనే కుటుంబాల సంఖ్య విశ్లేషించేం.

2022–23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మరియు సెప్టెంబర్ మధ్య కాలంలో తెలంగాణా లోని కార్మికులు 9.92 కోట్ల పని దినాలు లభించాయి, ఇది 2021–22 ఆర్థిక సంవత్సరంలో అదే సమయంలో లభించిన పని దినాల (11.52 కోట్లు) కంటే 13.9% తక్కువ. ఇదే సమయంలో FY 2020–21లో (12.7 కోట్లు)తో పోల్చితే పని దినాల తగ్గుదల దాదాపు 22%. చిత్రం 1లో చూపిన విధంగా, 2020–21 ఆర్థిక సంవత్సరం కంటే 2022–23 ఆర్థిక సంవత్సరంలో 24.5% తక్కువ కుటుంబాలు ఉపాధి హామీ లో పాల్గొన్నాయి, 2021–22 తో పోల్చితే ఈ సంఖ్య 12% తక్కువ. కానీ జాతీయ స్థాయి గణాంకాలు చూస్తే తెలంగాణ సాపేక్షంగా మెరుగైన పనితీరు కనబరిచిందని అనుకోవచ్చు. జాతీయ స్థాయిలో, 2021–22 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో పని దినాల తగ్గుదల శాతం 21.1%(తెలంగాణా 13.9%), పనిలో పాల్గొన్న కుటుంబాల సంఖ్యలో తగ్గుదల 19.2%(తెలంగాణా 12%).




చిత్రం *1:* రాష్ట్ర స్థాయిలో ఉపాధి పోకడలు *(సంవత్సరాల వారీ పోలిక).* గ్రాఫ్ లో స్కేల్ అనుసరించలేదు గమనించగలరు.

## జిల్లా స్థాయిలో ఉపాధి పరిస్థితి

FY 2021–2022తో పోల్చితే, 32 జిల్లాల్లో 24 జిల్లాలలో పని దినాల సంఖ్య తగ్గింది, కేవలం ఎనిమిది జిల్లాల్లో మాత్రమే పెరిగింది. చిత్రం 2 జిల్లాల వారీగా ట్రెండ్‌లను వివరిస్తుంది.

చిత్రం 2 లో చూపినట్టుగా, కామారెడ్డి (53.6%), నల్గొండ (39.5%), మరియు రంగారెడ్డి (34.5%) జిల్లాల్లో ఉపాధి తగ్గితే, హనుమకొండ జిల్లాలో (సుమారు 121%) లో పని దినాలు అత్యధికంగా పెరిగింది.




చిత్రం *2: గత 2* ఆర్థిక సంవత్సరాల్లో జిల్లా వారీగా పని దినాలు

## వివిధ వర్గాల కార్మికుల ఉపాధుల ధోరణి

గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో MGNREGA భాగస్వామ్యం తగ్గింది, అదే పరిస్థితి SC, ST మరియు ఇతర వర్గాలలో కూడా కనిపిస్తుంది. ఈ తగ్గుదల అత్యధికంగా STలలో 16.4%, SC లలో 13.5%, ఇతర సమూహాలలో 13.1% గా ఉంది.

టేబుల్ 2 గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఒకే సమయ వ్యవధిలో మూడు కేటగిరీలకు లభించిన పని దినాలు, పని దినాలలో తగ్గుదల శాతం చూపుతుంది.

టేబుల్ 2: ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర వర్గాలకు లభించిన పని దినాలు

| కార్మికుల సమూహం | పని దినాలు (లక్షలలో) | | పనిదినాల తగ్గుదల % |
|---|---|---|---|
| | ఆర్థిక సంవత్సరం **2022-23** | ఆర్థిక సంవత్సరం **2021-22** | |
| ఎస్సీ | 211.81 | 244.79 | 13.5 |
| ఎస్టీ | 204.54 | 244.58 | 16.4 |
| ఇతరులు | 575.63 | 662.16 | 13.1 |
| మొత్తం | 991.98 | 1151.53 | 13.9 |

## ముగింపు

గ్రామీణ ఉపాధి చట్టం డిమాండ్-ఆధారిత కార్యక్రమం. కానీ పని చేసే హక్కుకు సంబంధించిన సమస్యలపై గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసిన మా అనుభవం రీత్యా చూస్తే ఉపాధి కల్పించే బ్యూరోక్రసీ సామర్థ్యమే దాని విజయాన్ని నిర్ధారిస్తుంది అని తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కేటాయించిన పని దినాల సంఖ్యను ఉపయోగించుకుంది, కాబట్టి ఉపాధి హామీలో కార్మికులు నష్టపోకుండా చూసేందుకు తక్షణమే ఎక్కువ లేబర్ బడ్జెట్‌ను కేటాయించడం కేంద్ర ప్రభుత్వ తక్షణ కర్తవ్యం. ఐతే అసాధారణ రీతిలో ఉపాధి తగ్గుదలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి, కారణాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవడం అవసరం. అదనంగా, ఉపాధి హామీ పథకంలో కూలీల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలను ప్రత్యేక పరిగణలోకి తీసుకోవాలని మరియు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలని మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

## లిబ్‌టెక్ గురించి:

భారతదేశంలో ప్రజా సేవల మెరుగుదలపై ఆసక్తి కలిగిన కొందరు ఇంజినీర్లు, సామాజిక కార్యకర్తలు మరియు సామాజిక శాస్త్రవేత్తలు కలిసి లిబ్ టెక్ ఇండియా పేరుతో ఒక బృందంగా ఏర్పడి, గత 8 ఏళ్లుగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతో సహా దేశం లో పలు రాష్ట్రాల్లో పని చేస్తున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అధ్యయనం చేసి, ఎప్పటికప్పుడు నివేదికలను అందిచడం లిబ్ టెక్ ఇండియా ముఖ్య కార్యక్రమాల్లో ఒకటి.

**Team Behind This Report:**
Chakradhar Buddha | Diwakar Mantri

అనుబంధం *1:*

| క్రమ సంఖ్య | జిల్లా | పని దినాలు (ఎస్సీ) | | పని దినాలు (ఎస్టీ) | | పని దినాలు (ఇతరులు) | | పని దినాలు (మొత్తం) | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | **2022-23** | **2021-22** | **2022-23** | **2021-22** | **2022-23** | **2021-22** | **2022-23** | **2021-22** |
| **1** | Adilabad | 510646 | 686947 | 1368570 | 2169078 | 1065239 | 1575689 | 2944455 | 4431714 |
| **2** | Bhadradri Kothagudem | 470463 | 501407 | 2496769 | 2642184 | 1213514 | 1212420 | 4180746 | 4356011 |
| **3** | Hanumakonda | 385019 | 192887 | 37203 | 27587 | 1073470 | 455491 | 1495692 | 675965 |
| **4** | Jagtial | 596632 | 619925 | 143934 | 184552 | 1553017 | 1644509 | 2293583 | 2448986 |
| **5** | Jangaon | 555277 | 564654 | 642361 | 579333 | 1621379 | 1551542 | 2819017 | 2695529 |
| **6** | Jayashanker Bhopalapally | 675196 | 471266 | 355388 | 308592 | 1698544 | 1015935 | 2729128 | 1795793 |
| **7** | Jogulamba Gadwal | 560431 | 613503 | 34500 | 49540 | 1747591 | 2050685 | 2342522 | 2713728 |
| **8** | Kamareddy | 726853 | 1593228 | 718958 | 1387757 | 2487883 | 5492518 | 3933694 | 8473503 |
| **9** | Karimnagar | 605858 | 576667 | 14955 | 15169 | 1489324 | 1346557 | 2110137 | 1938393 |
| **10** | Khammam | 1222785 | 1380529 | 1167945 | 1177012 | 2627382 | 2628895 | 5018112 | 5186436 |
| **11** | Kumram Bheem(Asifabad) | 494416 | 609282 | 872053 | 1246033 | 1347195 | 1682263 | 2713664 | 3537578 |
| **12** | Mahabubabad | 516491 | 469881 | 2402778 | 1984803 | 1855388 | 1494622 | 4774657 | 3949306 |
| **13** | Mahabubnagar | 362024 | 434410 | 443589 | 523657 | 1625801 | 1965334 | 2431414 | 2923401 |
| **14** | Mancherial | 743770 | 945372 | 382435 | 491149 | 1097080 | 1376618 | 2223285 | 2813139 |
| **15** | Medak | 629145 | 772428 | 504357 | 689660 | 2369216 | 2983991 | 3502718 | 4446079 |
| **16** | Medchal | 34370 | 38219 | 2813 | 2695 | 70020 | 91892 | 107203 | 132806 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **17** | Mulugu | 311271 | 333089 | 715757 | 814522 | 856536 | 887816 | 1883564 | 2035427 |
| **18** | Nagarkurnool | 882133 | 782210 | 548084 | 527941 | 1777578 | 1618921 | 3207795 | 2929072 |
| **19** | Nalgonda | 900265 | 1572421 | 1240027 | 2011070 | 2827664 | 4623567 | 4967956 | 8207058 |
| **20** | Narayanpet | 250356 | 336746 | 116730 | 143896 | 1342973 | 1645035 | 1710059 | 2125677 |
| **21** | Nirmal | 884834 | 901785 | 800251 | 1069963 | 2597620 | 2626101 | 4282705 | 4597849 |
| **22** | Nizamabad | 1132614 | 1168000 | 912893 | 1146213 | 3244250 | 3461958 | 5289757 | 5776171 |
| **23** | Peddapalli | 427185 | 430594 | 70709 | 80560 | 1468979 | 1375799 | 1966873 | 1886953 |
| **24** | Rajanna Sirsilla | 503309 | 488609 | 243789 | 305690 | 1191543 | 1266408 | 1938641 | 2060707 |
| **25** | Rangareddy | 727742 | 1087366 | 332629 | 579316 | 1290261 | 1927995 | 2350632 | 3594677 |
| **26** | Sangareddy | 1342699 | 1241709 | 620152 | 707263 | 2049215 | 1956629 | 4012066 | 3905601 |
| **27** | Siddipet | 949582 | 1222726 | 178347 | 200258 | 3175925 | 3939515 | 4303854 | 5362499 |
| **28** | Suryapet | 1100947 | 1344757 | 1325721 | 1466192 | 3410617 | 3833128 | 5837285 | 6644077 |
| **29** | Vikarabad | 1430488 | 1684656 | 578092 | 785880 | 2756505 | 3451611 | 4765085 | 5922147 |
| **30** | Wanaparthy | 369372 | 395681 | 271301 | 317648 | 1732211 | 1876150 | 2372884 | 2589479 |
| **31** | Warangal | 348599 | 448623 | 611349 | 540531 | 1249413 | 1498117 | 2209361 | 2487271 |
| **32** | Yadadri Bhuvanagiri | 529996 | 569282 | 299995 | 282687 | 1649980 | 1658428 | 2479971 | 2510397 |